# News Item in Daily News Papers on 03-05-2017

## In EENADU

### రూ.1400 కోట్లతో 3 ఎత్తయిన రహదారులు

- వేగంగా గుంతలు పూడ్చండి
- మంత్రి తుమ్మల ఆదేశం

ఈనాడు, హైదరాబాద్: కేంద్రం నుంచి తెలంగాణకు కీలకమైన ప్రాజెక్టులు మంజూరైనట్లు రహదారులు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఆశాఖ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడారు. హైదరాబాద్‌లో ఆరాంగడ్, ఉప్పల్, ఎల్‌బీనగర్ కూడళ్లలో మూడు ఎత్తయిన రహదారుల నిర్మాణానికి కేంద్రం అంగీకరించిందన్నారు. గతంలో వీటిని పక్కనపెట్టారని, ముఖ్యమంత్రి చొరవతో కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ వీటిని మంజూరు చేశారన్నారు. వీటికి రూ.1400 కోట్లు కేంద్రం మంజూరు చేసిందన్నారు. రాష్ట్రానికి రెండు ఆర్థిక నడవా రహదారులు మంజూరయ్యాయన్నారు. నార్కెట్‌పల్లి-నల్గొండ-తిప్పర్తి-మిర్యాలగూడ-కొండప్రోలు-పొందుగల మీదుగా 98 కిలోమీటర్ల మేర ఒకటి, జడ్చర్ల- దమగ్నాపూర్-కర్ణాటక సరిహద్దుల గుండా 109 కిలోమీటర్లతో మరొక రహదారి నిర్మించనున్నట్లు తెలిపారు. రహదారుల నిర్మాణంలో భూసేకరణకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని జిల్లాల కలెక్టర్లను కోరారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా రహదారుల గోతులున్న అంశాన్ని మంత్రి ప్రస్తావిస్తూ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. వాటికి మరమ్మతు చేయాలని ఆదేశించారు. శాసనసభ్యుల నివాస, అధికారిక కార్యాలయాల భవనాలకు పలు నియోజకవర్గాల్లో భూసేకరణ, స్థలాల గుర్తింపులో జాప్యం చోటుచేసుకుంటున్న తీరుపైనా మంత్రి సమీక్షించారు. 28 జిల్లాల్లో సమీకృత కార్యాలయ భవనాల నిర్మాణాలకు 21 జిల్లా కేంద్రాల్లో భూసేకరణ పూర్తయిందని, త్వరలోనే టెండర్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఎన్‌సీలు గణపతిరెడ్డి, రవీందర్‌రావు, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు విజయ్ శ్రీవాత్సవ, శైలజ పాల్గొన్నారు.

## In ANDHRA JYOTHI

### రహదారుల అభివృద్ధికి రూ.5900 కోట్లు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు కేంద్రం ఓకే



హైదరాబాద్, మే 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జాతీయ రహదారుల(ఎన్‌హెచ్) అభివృద్ధికి కేంద్రం నుంచి భారీ నిధులు రాబట్టే ప్రణాళికను అమలు చేస్తున్నామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఎన్‌హెచ్‌ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రూ.5900 కోట్ల ప్రణాళికకు కేంద్రం ఓకే చెప్పిందని మంగళవారం అధికారులతో జరిపిన సమీక్షలో మంత్రి చెప్పారు. జాతీయ రహదారుల అభివృద్ధికి గత నెలలో కేంద్రానికి రూ.4500 కోట్ల ప్రతిపాదనలు పంపి ఆమోదించుకున్నామని, తాజాగా సీఎం కేసీఆర్ చొరవతో మూడు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి మరో రూ.1400 కోట్ల ప్రతిపాదనలు పంపించగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారన్నారు. రాష్ట్రానికి కొత్తగా రెండు ఎకనామిక్ కారిడార్లు కూడా మంజూరయ్యాయన్నారు. భూ సేకరణ చేపట్టాలని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఈ నెలాఖరులోపు రోడ్లపై గుంతలు లేకుండా చూడాలని, మరమ్మతులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. సీఎం ప్రస్తావించిన వరంగల్-పాలకుర్తి రోడ్లకు సంబంధించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమీకృత కలెక్టరేట్లు, శాసన సభ్యుల నివాస సముదాయాల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఆంధ్రజ్యోతి Wed, 03 May 2017
epaper.andhrajyothy.com/c/18748770

**In SAKSHI**

తెలం

# రాష్ట్రానికి రెండు ఎకనమిక్ కారిడార్లు

## మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



సాక్షి, హైదరాబాద్: తెలంగాణకు కొత్తగా రెండు ఎకనమిక్ కారిడార్ రహదారులు మంజూరయ్యాయని రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. నార్కెట్‌పల్లి–నల్లగొండ–తిప్పర్తి–మిర్యాలగూడ–కొండ్రపోలు–పొందుగల మధ్య 98 కి.మీ. మేర, జడ్చర్ల–దామగ్నాపూర్–కర్ణాటక సరిహద్దు వరకు 109 కి.మీ. మేర రెండు రహదారులను జాతీయ రహదారులుగా అభివృద్ధి చేయనున్నట్టు వెల్లడించారు. మంగళవారం ఈ మేరకు ఆయన రహదారులపై సమీక్షించారు. జూన్ 1వ తేదీ తర్వాత రోడ్లపై గుంతలు కనిపిస్తే అధికారులను సస్పెండ్ చేస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించిన నేపథ్యంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ రెండు ఎకనమిక్ కారిడార్లపై అధికారులతో చర్చించారు. సంబంధించిన డీపీఆర్‌లు సిద్ధం చేసి పంపాలని ఆదేశించారు. 2017–18 ఆర్థిక సంవత్సరంలో రూ.4,500 కోట్ల విలువైన పనులతో కూడిన వార్షిక ప్రణాళికకు అదనంగా ఆరాంఘర్, ఉప్పల్, ఎల్‌బీనగర్ కూడళ్లలో నిర్మించే మూడు ఎలివేటెడ్ కారిడార్లు జతయ్యాయని పేర్కొన్నారు. మొత్తంగా రూ.5,900 కోట్ల విలువైన పనులు రాష్ట్రానికి సాధించినట్టు వెల్లడించారు. జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణ ఇబ్బందులు అధిగమించేలా ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లతో సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. సీఎం ఆదేశించినట్టుగా రహదారులపై గుంతలు లేకుండా మే చివరి నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేల భవనాల నిర్మాణాన్ని వేగిరం చేసి సకాలంలో పూర్తి చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో ఈఎన్‌సీలు రవీందర్‌రావు, గణపతిరెడ్డి, సీఈలు చంద్రశేఖరరెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY
Wed, 03 May 2017
epaper.sakshi.com//c/18766547

**In VAARTHA**

# కొత్తగా రెండు ఆర్థిక కారిడార్లు



## రూ.1400 కోట్లతో ఆరాంగఢ్, ఉప్పల్, ఎల్బీనగర్‌లో ఎలివేటెడ్ కారిడార్లు

## రహదారుల కోసం కేంద్రం నుంచి రూ.5900 కోట్లు సాధించాం!

## ఆర్అండ్‌బి శాఖ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, మే 2 ప్రభాతవార్త:** రాష్ట్రానికి కొత్తగా రెండు ఎకనామిక్ కారిడార్లు వస్తాయని అర్అండ్‌బి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. హైదరాబాద్‌లోని ఆరాంగఢ్, ఉప్పల్, ఎల్బీనగర్, కూడళ్లలో మూడు ఎలివేటెడ్ కారిడార్లకు అనుమతి ఇచ్చామని ఆయన తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణ పనులపై మంత్రి తమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఎర్రమంజిల్‌లోని ఇంజనీర్-ఇన్-చీఫ్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రధానంగ నగరానికి ఆరంగఢ్, ఉప్పల్, ఎల్‌బినగర్ కూడళ్లలో ఎలివేటెడ్ కారిడార్లు ఎత్తైన రహదారులకు అనుమతి వచ్చిందని ఆయన పేర్కొనా న్నరు. సిఎం కేసిఆర్ సూచనలతో మున్సిపల్ మంత్రి కేటిఆర్, రాష్ట్ర సలహాదారు రాజీవ్‌శర్మ ఢిల్లీలో కేం ద్ర రవాదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి రా ష్ట్రానికి అదనగా పైమూడు నూతన ఎలివేటెడ్ కారిడార్లను సాధించారు. గతంలో పక్కనపెట్టన ఈ ప్రతిపాదనను సిఎం చొరవతో కేంద్రం ఈమూడు ఎలివేటెడ్ కారిడార్లను హైదరాబాద్ నగరానికి వన్నే తెచ్చేలా సిఎం కృషి వల్ల సాధించినందుకు ఈసమావేశంలో మంత్రి హర్షం వ్యక్తం చేశారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి గతనెలలో పంపిన రూ.4500 కోట్ల వార్షిక ప్రణాళికకు అదనంగా ఈమూడు ఎలివేటెడ్ కారిడార్లకు రూ.1400 కోట్ల అనుమతులు, అంటే మొత్తంగా రూ.5900 కోట్లు రాష్ట్రానికి సాధించినట్లు నాగేశ్వరరావు తెలిపారు. నిత్యం సతమతమయ్యే ట్రాఫిక్ పెనుభూతాన్ని నుంచి హైదరాబాద్ నగరానికి ఈమూడు ఎలివేటెడ్ కారిడార్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, నగరం నుంచి ఇతర పట్టణాలకు అదేవిధంగా ఇతర పట్టణాల నుండి హైదరాబాద్‌నగరానికి వచ్చే ప్రయాణీకులకు ఎంతో సౌఖ్యంగా ఉండి ట్రాఫిక్ సమస్యలను తీరుస్తుందని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రానికి నూతనంగా 2 ఎకనామిక్ కారిడార్లు అవి నార్కట్‌పల్లి-నల్గొండ-తిప్పర్తి-మిర్యాలగూడ-కొ ండ్రపోలు-పొందుగల 98 కి.మీ. జడ్చెర్ల దమగ్నాపూర్-కర్ణాటక సరిహద్దు 109 కి.మీ. మంజూరైనాయన్నారు. జాతీయ రహదారుల సంస్థ అభివృద్ధి చేసే అన్ని రోడ్లలో భూసేకరణ, ఇతర అవరోధాలను అధిగమించేందుకు సూచనలు మంత్రి

≫2

వార్త
Wed, 03 May 2017
epaper.vaartha.com//c/18886860

## In Andhra Prabha

# సీఎం చొరవతోనే ఎలివేటెడ్ కారిడార్లు



**జాతీయ రహదారులపై ఉన్నత స్థాయి సమీక్షలో పాల్గొన్న మంత్రి తుమ్మల**

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** హైదరాబాద్‌లో మూడు ఎలివేటెడ్ కారిడార్లకు కేంద్ర అనుమతి లభించిందని రహదారులు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఎర్రమంజిల్‌లోని ఇంజనీర్ ఇన్ చీఫ్ కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. ఆరంఘర్, ఉప్పల్, ఎల్‌బీ నగర్ కూడళ్లలో ఎత్తయిన రహదారులకు సీఎం కేసీఆర్ చొరవతో సాధించామని చెప్పారు. గతంలో పక్కన పెట్టిన ఈ ప్రతిపాదనను సీఎం కృషితోనే తిరిగి సాధించినట్లు ఆయన వెల్లడించారు.

**రాష్ట్రానికి నూతనంగా రెండు ఆర్థిక కారిడార్ రహదారులు...**

నార్కెట్‌పల్లి-నల్గొండ-తిప్పర్తి-మిర్యాలగూడ-కొండప్రోలు-పొందుగల 98 కిలోమీటర్ల రహదారి

జడ్చెర్ల-దమగ్నాపూర్-కర్నాటక సరిహద్దు 109 కిలోమీటర్లతో...

ఆంధ్రప్రభ Wed, 03 May 2017
epaper.prabhanews.com//c/188871

## In Mana Telangana

# వారం రోజుల్లో సమీకృత జిల్లా కార్యాలయాలకు టెండర్లు

- రాజధానిలో మూడు ఎలివేటెడ్ కారిడార్లకు కేంద్రం ఓకే
- రోడ్లు భవనాల శాఖ సమీక్షలో తుమ్మల



**మన తెలంగాణ** / హైదరాబాద్ : కొత్త జిల్లాల్లో 28 సమీకృత కార్యాలయ భవనాలకు 21 జిల్లా కేంద్రాలలో భూసేకరణ పూర్తి అయ్యిందని, ఈ పనుల టెండర్లు ఈ వారంలో పిలుస్తామని రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. జిల్లాల్లోని శాసన సభ్యుల అధికార నివాస, కార్యాల నిర్మాణాలలో ఇంకా భూసేకరణ లేదా స్థలాల గుర్తింపు జరగని జిల్లాల కలెక్టర్లకు భూసేకరణ త్వరితగతిన పూర్తి చేసి పనులు వేగవంతం చేసేలా చూడాలని మంత్రి తుమ్మల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగరానికి రూ. 1400 కోట్ల వ్యయంతో మూడు చోట్ల ఎలివేటెడ్ కారిడార్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. రద్దీ నేపథ్యంలో ఎల్‌బి నగర్, ఉప్పల్, ఆరంఘర్ కూడళ్లలో ఈ ఎలివెటెడ్ కారిడార్లు రానున్నాయన్నారు. ముఖ్యమంత్రి సూచన మేరకు మంత్రి కెటిఆర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్ శర్మ ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఈ మూడు ఎలివేటర్లకు సాధించారన్నారు. గతంలో పక్కన బెట్టిన ఈ కారిడార్లకు సిఎం కెసిఆర్ చొరవతో మళ్లీ జీవం వచ్చిందన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి గత నెలలో పంపిన 4500 కోట్ల వార్షిక ప్రణాళికకు అదనంగా ఈ మూడు ప్రాజెక్టులకు గాను 1400 కోట్లతో కలిపి మొత్తం 5900 కోట్ల నిధులు రాష్ట్రానికి కేంద్రం నుండి సాధించినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. జడ్చర్ల- కర్నాటక రాష్ట్ర సరిహద్దు దమగ్నాపూర్ వరకు 109 కి.మీ, అలాగే నార్కెట్‌పల్లి-నల్గొండ-తిప్పర్తి-మిర్యాలగూడ-కొండప్రోలు-పొదుగల వరకు 98 కి.మీ రహదార్లను ఎకనామిక్ కారిడార్లుగా అభివృద్ధి చేస్తామన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గుంతల రోడ్లకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని, ఈ నెలాఖరులోగానే ఈ ఎత్తు పల్లాలను సవరించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇఎన్‌సిలు గణపతిరెడ్డి, రవీందర్ రావు, సిఇలు మహేందర్ , చంద్రశేఖర్ రెడ్డి, నేషనల్ హైవే అధికారులు విజయ్ శ్రీవాత్సవ తదితరులు పాల్గొన్నారు.

మన తెలంగాణ Wed, 03 May 2017
epaper.manatelangana.news//c/18888118

**In Telangana Today**

# Three elevated corridors approved

CITY BUREAU
Hyderabad



Three elevated corridors will be coming up at Aramgarh, Uppal and LB Nagar at an estimated cost of Rs 100 crore.

Union Minister for Road Transport Nitin Gadkari sanctioned the three projects after Municipal Administration and Urban Development Minister KT Rama Rao and senior officials met him in New Delhi.

In addition to the Rs 4,500 crore approved for the State as per the 2017-18 annual plan, the Centre cleared the three projects, approving total Rs 5,900 crore for the State, said Road and Buildings Minister T Nageswara Rao during a meeting with R&B officials here on Tuesday.

These projects were sidelined in the past but Chief Minister K Chandrasekhar Rao was very particular about taking up these projects to address the traffic woes in the respective areas, he said.

In addition to the elevated corridors, the Central government has also sanctioned two economic corridors. While the Narketpalli, Nalgonda, Tipparthi, Miryalguda, Kondrapolu and Pondugula corridor will cover over 98 km, the Jedcharla-Damagnapur-Karnataka border will be spread over 109 km.

**Centre clears it in addition to the Rs 4,500 crore approved for the State as per the 2017-18 annual plan**

In view of National Highway Authority of India taking up road works in different areas, Rao suggested few measures to officials to overcome land acquisition and other hurdles.

He directed the district Collectors to expedite the land acquisition process, facilitating early completion of works. Following Chief Minister's orders to clear all potholes, the Minister warned officials of stern action if they compromised in quality and failed to complete the works before this month-end.

Regarding construction of camp houses for legislators, the Minister directed Collectors to identify lands or complete the land acquisition at the earliest.